ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

సుల్తానాబాద్, జనవరి 10 : ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, సీఐ సుబ్బారెడ్డి హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం వారు మాట్లాడారు. ఇసుక అక్రమంగా తరలిస్తే పట్టుబడిన మొదటి సారి రూ. 25 వేలు, రెండోసారి పట్టుబడితే రూ. 50 వేలు, మూడోసారి పట్టుబడితే ఏకంగా ట్రాక్టర్‌ను సీజ్ చేస్తామని చెప్పారు. ప్రభుత్వ సెలవు దినాల్లో ఇసుకను తరలించవద్దన్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల్లోపు మాత్రమే ఇసుక రవాణాకు అనుమతి ఉందన్నారు. ఈనెల 16 నుంచి ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయని, ట్రాక్టర్ యాజమానులు, ప్రజలు సహకరించాలని కోరారు.

స్థానిక అవసరాలకే ఇసుక

ముత్తారం, జనవరి 10: స్థానిక అవసరాలకు మాత్రమే ఇసుక వాడుకోవాలని తహసీల్దార్ సుమన్ తెలిపారు. స్థానిక తహసీల్ కార్యాలయంలో సాండ్ టాక్సీ ట్రాక్టర్ యాజమానులు, డ్రైవర్లతో తహశీల్దార్ , ఎస్ఐ నరేశ్ సమావేశాన్ని నిర్వహించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును.

No Brokers. 9553973999 / 6303049720.

NT-326614

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571

9182 777 189

విద్యాసంస్థల్లో ముందస్తు సంక్రాంతి సంబురాలు

పెద్దపల్లి కమాన్: ట్రినిటీ కళాశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

ధర్మారం: సాయి మణికంఠ పాఠశాలలో భోగి మంటలు వేస్తున్న విద్యార్థులు

జూలపల్లి : పెద్దాపూర్ ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన భోగిమంటలు

పెద్దపల్లి కమాన్/మంథని/ధర్మారం/ సుల్తానాబాద్/ జూలపల్లి/ కమాన్‌పూర్/రామగిరి, జనవరి 10 : జిల్లాలోని పలు విద్యాసంస్థల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ముగ్గుల పోటీలు, భోగి మంటలు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, పతంగుల ఆటలతో విద్యాసంస్థలు సందడిగా మారాయి. పెద్దపల్లిలోని ట్రినిటీ బీఈడీ, డీఈడీ కళాశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి ముగ్గులను తిలకించి విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. క్రిసెంట్ పబ్లిక్ స్కూల్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎక్సైజ్ ఎస్ఐ సరిళ బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐని ఉపాధ్యాయులు, విద్యార్థినులు సన్మానించారు. ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, ఇన్‌చార్జి తబసుమ్ ఉన్నారు. గాయత్రి విద్యానికేతన్, అమర్‌నగర్ ప్రైమరీ స్కూల్ లో చిన్నారులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. సరస్వతీ శిశుమందిర్ హైస్కూల్‌లో విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి (మహిళా విభాగం) ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ధర్మారంలోని సాయి మణికంఠ మోడ్రన్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ జైన సురేశ్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ జైన రమాదేవి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. సుల్తానాబాద్‌లోని శ్రీవాణి కళాశాలతో పాటు, నేహ స్కూల్, సుభాష్ నగర్‌ప్రభుత్వ పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. జూలపల్లి మండలం పెద్దాపూర్‌లోని ఆదర్శ పాఠశాలలో సంక్రాంతి సంబురాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు పూరిళ్లు నిర్మించి గోమాతను అలంకరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షాదుల్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రామగిరి మండలం సెంటినరీకాలనీలోని ప్రగతి పాఠశాలలో విద్యార్థినులు వేసిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కరస్పాండెంట్ కేశవరెడ్డి–స్వరూప దంపతులు పండుగ ప్రాశస్త్యాన్ని వివరించారు. కమాన్‌పూర్ మండలంలోని రొంపికుంటలోని ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లోని విజేతలకు హెచ్ఎం సత్యనారాయణ బహుమతులు అందజేశారు.

సింగరేణి బ్లాస్టింగ్‌లపై జనాగ్రహం

ప్రాజెక్టు కార్యాలయాన్ని ముట్టడించేందుకు తరలిస్తున్న కార్పొరేటర్, ప్రజలు

- ఓసీపీ-5ని ముట్టడించిన మూడు డివిజన్ల ప్రజలు
- పర్యావరణ విధ్వంసమే కాదు.. ప్రాణహాని ఉందని ఆందోళన
- పేలుళ్ల మోతాదు తగ్గించాలని డిమాండ్

కోల్‌సిటీ, జనవరి 10: సింగరేణి ఉపరితల గనుల్లో బ్లాస్టింగ్‌లపై ప్రభావిత ప్రాంతాల ప్రజలు ఆగ్రహిస్తున్నారు. గురువారం ఫైవింక్లయిన్ ఏరియాలో ధర్నా చేయగా, శుక్రవారం గోదావరిఖనిలోని 11, 12, 33 డివిజన్లలోని ప్రజలు ఆందోళన చేశారు. 12వ డివిజన్ కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ ఆధ్వర్యంలో వందలాది మంది ఓసీపీ–5 ప్రాజెక్టు క్యాంపు కార్యాలయానికి చేరుకుని బైఠాయించారు. రామగుండం ఓసీపీ–5, 3 ప్రాజెక్టుల్లో బ్లాస్టింగ్‌లతో పర్యావరణ విధ్వంసం జరుగుతున్నదని, మనుషుల ప్రాణాలకు హాని ఉంటుందని ఆగ్రహించారు. తక్కువ కాలంలో ఎక్కువ బొగ్గు ఉత్పత్తి చేయాలన్న ధ్యాసతో మూడు నాలుగు రోజులుగా సామర్థ్యానికి మించి బ్లాస్టింగ్‌లు చేస్తున్నారని, దీంతో సమీప కాలనీల్లో దుమ్ము, ధూళి, బొగ్గు వెదజల్లినట్లు పడుతున్నదని మండిపడ్డారు. వచ్చే దుమ్ముతో పిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలతో అవస్థలు పడుతున్నారని ఆవేదన చెందారు. బ్లాస్టింగ్‌ల ప్రభావంతో ఇండ్లు కూడా ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బ్లాస్టింగ్‌ల మోతాదు తగ్గించని పక్షంలో ఉత్పత్తిని అడ్డుకుంటామని హెచ్చరించారు. అధికారులు వచ్చి, పండుగ తర్వాత కాలనీలను సందర్శించి.. తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొబ్బిలి సతీశ్, బస్తీ పెద్దలు శంకర్ గౌడ్, తోడేటి శ్రావణ్ పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

కాల్వశ్రీరాంపూర్, జనవరి10: కాల్వశ్రీరాంపూర్ శివారు సర్వే నెంబర్ 597 లో పాండవుల గుట్ట ప్రభుత్వ భూమి నుంచి మట్టి అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్థులు శుక్రవారం తహసీల్దార్ వకీల్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుట్ట నుంచి మట్టి తీసిన చోట ఆ భూమిని అక్రమంగా ఖబ్జా చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ భూమి నుండి ఎలాంటి తవ్వకాలు జరపవద్దని బోర్డు ఏర్పాటు చేసినా మట్టి తవ్వకాలు ఆగడంలేదంటూ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ విషయమై తక్షణమే స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. ఇక్కడ గ్రామస్థులు సుదాటి కర్ణాకర్‌రావు, మాదాసి రాంచంద్రం, నిదానపురం దేవయ్య, చంద్రశేఖర్, రాజేందర్, మొగిళి, రాజయ్య, కుమార్,తదితరులు ఉన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులకు గడువు మార్చి 31

కోల్‌సిటీ, జనవరి 10: లే ఔట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) దరఖాస్తుల పరిష్కారానికి మార్చి 31వ తేదీ ఆఖరి గడువుగా నిర్ణయించినట్లు రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏసీ) జే అరుణ శ్రీ తెలిపారు. 2020లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారు వెంటనే స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని పట్టణ ప్రణాళిక విభాగాల్లో సంప్రదించి నిర్ణీత రుసుం, అవసరమైన డాక్యుమెంట్లను సమర్పించి స్థలా ను క్రమబద్ధీకరించుకోవాలని కోరారు. గడువు ముగిసేలోపు సంప్రదిస్తే స్థలం రిజిస్ట్రేషన్ చేసుకున్న నాటి విలువపై 14 శాతం రుసుంగా చెల్లిస్తే సరిపోతుందన్నారు. అదే గడువు తేదీ దాటిన పక్షంలో అప్పటి తాజా మార్కెట్ విలువ ప్రకారం ఎక్కువ రుసుం చెల్లించాల్సి వస్తుందన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్న వారు వినియోగించుకోవాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అంతర్గాం, జనవరి 10:ప్రతి నెల రెండో శనివారం మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ శంకర్ తెలిపారు. శనివారం ఉదయం 11 నుంచి సాయంత్రం 3 గం.ల వరకు ఆకెనపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న దుకాణాలను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్లు

అదను చూసి...'ఆపరేషన్'

- ఖని నడిబొడ్డున దుకాణాల తొలగింపు
- ఉద్రిక్తతల నడుమ కూల్చివేతలు
- ముందే చెప్పిన 'నమస్తే తెలంగాణ'

కోల్‌సిటీ, జనవరి 10: గోదావరిఖని నడిబొడ్డున ప్రధాన చౌరస్తాలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న దుకాణాల కూల్చివేత చర్యలు నగరంలో ప్రకంపనలు సృష్టించాయి. రెండు రోజుల క్రితం నమస్తే తెలంగాణ దినపత్రికలో 'మళ్లీ ఆపరేషన్ కూల్చివేత' శీర్షికన ప్రత్యేక కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. వ్యాపారులు ఆందోళన చెందుతున్న తరుణంలో టౌన్ ప్లానింగ్ అధికారులు అదను చూసి శుక్రవారం రాత్రి భారీ పోలీస్ బందోబస్తు మధ్య షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న దుకాణాలను కూల్చివేత చేపట్టారు. వ్యాపారులు అడ్డుకునే ప్రయత్నం చేసినా కూల్చివేతలు మాత్రం ఆపలేదు. తెల్లారితే రెండో శనివారం,ఆపై ఆదివారం కోర్టుకు వరుసగా సెలవులు రావడంతో అదను చూసి కూల్చివేత చర్యలకు పాల్పడినట్లు తెలుస్తున్నది. అప్పటిదాకా స్తబ్ధుగా ఉన్న ఆ ప్రాంతంలో ఒక్కసారిగా అలజడి నెలకొంది. చౌరస్తాలోని దుకాణాలను కూల్చివేస్తున్న సంఘటన దావానంలా వ్యాపించడంతో పెద్ద సంఖ్యలో జనాలు అక్కడికి తరలివచ్చారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా పోచమ్మ మైదానంలో గతంలో వెలిసిన దుకాణాలు అనధికారమని రెవెన్యూ అధికారులు నిర్ధారించారు. దాంతో నగర పాలక టౌన్ ప్లానింగ్ అధికారులు శుక్రవారం రాత్రి జేసీబీల సాయంతో అక్రమ కట్టడాలను నేలమట్టం చేశారు. ఓ వైపు వ్యాపారుల ఆర్తనాదాలు, మరోవైపు కూల్చివేత చర్యలతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ విషయమై రామగుండం కమిషనర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీని వివరణ కోరగా పోచమ్మ మైదానంలోని నిర్మాణాలు అనధికారమని రెవెన్యూ శాఖ నిర్ధారించాకే తాము తొలగింపు చర్యలు చేపట్టామని స్పష్టం చేశారు. ఆ ప్రాంతంలో ఉన్న అనధికార నిర్మాణాలన్నింటినీ తప్పకుండా కూల్చివేస్తామని తేల్చి చెప్పారు. ఇదిలా ఉండగా ఈ కూల్చివేత చర్యలను చూసి జనమంతా విస్తుపోయారు.

గుండెపోటుతో యువ కార్మికుడి మృతి

నరేశ్ కుమార్(ఫైల్)

గోదావరిఖని, నవంబర్ 10 : సింగరేణి ఆర్జీ–1లోని జీడీకే 2 ఇంక్లైన్‌లో శుక్రవారం గుండెపోటుతో యువ కార్మికుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. గనిలో కోల్‌కట్టర్‌గా పనిచేస్తున్న గొల్లపల్లి నరేశ్‌కుమార్(32) గనిలోని మ్యా న్‌వెల్ వద్ద శుక్రవారం డ్యూటీ మార్టర్ పడిన కొద్దిసేపటికి గుండెపోటుతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీంతో తోటి కార్మికులు వెంటనే దవాఖానకు తరలించగా, నరేశ్‌కుమార్ అప్పటికే మృతిచెందినట్లు సంబంధిత వైద్యులు తెలిపారు. కోల్‌కట్టర్‌గా పదోన్నతి పొందిన నరేశ్‌కుమార్ డ్యూటీకి వచ్చి గుండెపోటుతో మృతి చెందడంపై కార్మికులు సంతాపం వ్యక్తం చేశారు. అయితే, సకాలంలో సింగరేణి అంబులెన్స్ రాలేకపోవడంతోనే నరేశ్‌కుమార్ మృతి చెందినట్లు కార్మికులు ఆరోపించారు. నరేశ్‌కుమార్ మృతిని ప్రమాదకరంగా గుర్తించాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజిరెడ్డి, హెచ్ఎంఎస్ ప్రధానకార్యదర్శి రియాజ్ అహ్మద్, బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మృతదేహం వద్ద పూలు వేసి నివాళులర్పించి, సంతాపం వ్యక్తం చేశారు.

పోలీసుల ఉదారత రోడ్డుపై గుంతల పూడ్చివేత

పాలకుర్తి, జనవరి10: పోలీసులు బసంత్‌నగర్ నుంచి కుక్కలగూడూర్ రహ దారిపై ఉన్న గుంతలను ఆదివారం పూడ్చా రు. ప్రధాన రహదారిపై ప్రమాదకర మైన గుంతలు ఉండటం తో నిత్యం ప్రయాణి లు, ద్విచక్రవాహనదారులు ఇబ్బందులు పడు తుండటంతో స్పందించి న బసంత్‌నగర్ ఎస్.ఐ. స్వామి సిబ్బంది తో కలిసి గుంత లపై డాంబర్ వేయించి, పూడ్చివేశారు. పోలీసులకు చుట్టుపక్క గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

పాలకుర్తి,జనవరి10: పాలకుర్తి మండలం ఈసాలతక్కళ్లపల్లి గ్రామంలో రూ.10లక్షలు, డీఎంఎఫ్‌టీ నిధులతో సిసిరోడ్డు నిర్మాణానికి శుక్ర వారం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ శంకుస్థాపన చేశారు. గ్రామంలోని హైస్కూల్‌కు రూ.10లక్షల, సిడిఎఫ్ నిధులతో ప్రహరీగోడ నిర్మాణం, రూ.5లక్షలతో బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులను ప్రారంభించారు. రాబోయే నాలుగు సంవత్సరాల్లో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, ప్రజలు సహకరించాలని కోరారు. ఫ్యాక్స్ చైర్మన్ బయ్యపు మనోహర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గాలిపెల్లి తిరుపతి, కార్యక్రమంలో మక్కాన్‌సింగ్ సేవాసమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్, తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ పూర్ణచందర్, డీఈ అప్పలనాయుడు, ఎఇ రమేష్, మండలపార్టీ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్‌గౌడ్, యూత్ అధ్యక్షుడు కె.వాసు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

కంప్యూటర్ క్లాసులు

మంథని, జవవరి10: మంథని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ క్లాసులు చెప్పుతున్నారు . పాఠశాలలో విద్యానభ్యసిస్తున్న 6 –10వ తరగతి విద్యార్థులకు కంప్యూటర్ బోధనను అందిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత శుక్రవారం తెలిపారు. ఎమ్మెస్ ఆఫీస్, పవర్ పాయింట్, ఎక్సెల్, వర్డ్ ఆర్ట్ ప్రాథమిక అంశాలపై తర్ఫీదు ఇస్తున్నట్లు చెప్పారు. కంప్యూటర్ విద్య అందించడంపై తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్థిక సాయం

కోల్‌సిటీ, జనవరి 10: రామగుండం నగర పాలక సంస్థ 7వ డివిజన్‌కు చెందిన నరేష్ అనే వ్యక్తి ఇటీవల రోడ్డు ప్రమాదంకు గురై ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతుండగా, అతని పరిస్థితి తెలుసుకున్న వీహెచ్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు హరీష్ రెడ్డి రూ.10వేల ఆర్థిక సాయం పంపించారు. ఈమేరకు వీహెచ్ఆర్ రామగుండం టీం సభ్యులు శుక్రవారం ప్రమాద బాధితునికి అందజేసి భరోసా కల్పించారు. అతని ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని పరామర్శించారు. కార్యకమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం ఏర్పాటు చేయండి

కోల్‌సిటీ, జనవరి 10: రామగుండంలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయంను ఏర్పాటు చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేశ్ కోరారు. ఈమేరకు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జై.శంకర్ జీకి లేఖ పంపించినట్లు తెలిపారు. దేశంలో ఆర్థిక వ్యవస్థ, ప్రపంచీకరణ విస్తరించినందున పాస్‌పోర్ట్ సేవలకు డిమాండ్ పెరిగిందనీ, రామగుండం పారిశ్రామిక ప్రాంతం నుంచి పాస్‌పోర్టు కోసం కరీంనగర్, హైదరాబాద్, నిజామాబాద్ ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు.

నూతన అగ్నిమాపక వాహనం ప్రారంభం

అగ్నిమాపక వాహనానికి పూజలు చేస్తున్న అధికారులు

పెద్దపల్లి టౌన్, జనవరి 10: ప్రజల సౌకర్యార్థం దాదాపు రూ.60 లక్షలతో నూతన అగ్నిమాపక వాహనం కొనుగోలు చేసినట్లు ఇన్‌చార్జి ఫైర్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి ఫైర్ స్టేషన్‌లో నూతన అగ్నిమాపక వాహనాన్ని పారంభించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఫైర్ అధికారి దేవనంది శ్రీనివాస్ జిల్లా కేంద్రానికి నూతన అగ్నిమాపక వాహనం అత్యవసరమని డైరెక్టర్ ఆఫ్ జనరల్ ఫైర్ సర్వీస్ ఎర్రం నాగిరెడ్డికి విన్నవించారు. స్పందించిన డీజీ నూతన అగ్నిమాపక వాహనాన్ని మంజూరు చేశారని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇక్కడ జన్నారం ఫైర్ అధికారి దేవనంది శ్రీనివాస్, గోదావరిఖని ఫైర్ అధికారి లక్ష్మీనారాయణ, ఫైర్‌మెన్ రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

దొంగతుర్తిని మండలం చేయాలి

ధర్మారం,జనవరి10: దొంగతుర్తి కేంద్రంగా కొత్త మండలం ఏర్పాటు చేయాలని పలు గ్రామాల ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మాజీ ఎంపీపీ కొడారి హన్మయ్య ఆధ్వర్యంలో పలు గ్రామాల మాజీ ప్రతినిధులు ధర్మారంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. దొంగతుర్తి, రామయ్యపల్లి, రచ్చపల్లి, పైడిచింతలపల్లి,ఖానంపల్లి,బుచ్చయ్యపల్లి,నర్సింహులపల్లి,బొట్లవనపర్తి, ఖిలావనపర్తితో పాటు అనుబంధ గ్రామాలు గురుపల్లి, చింతలపల్లి,మర్రిపల్లిని కలిపి కొత్త మండలంగా ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో ఏఎంసీ డైరెక్టర్ అలువాల రాజేశం, మాజీ సర్పంచులు జుంజిపల్లి రమేశ్,ఆవుల శంకరమ్మ, మల్లయ్య, నాయకులు లైశెట్టి రాములు,వెన్నెం రమేశ్,వేల్పుల శంకర్, దీటి మల్లయ్య,నార లచ్చయ్య,మహేందర్ పాల్గొన్నారు.

దొంగతుర్తిలో లయన్స్ క్లబ్ ఏర్పాటు

డైరెక్టర్ బాబురావుకు జ్ఞాపిక అందిస్తున్న ఆర్‌సీ రాజేందర్

ధర్మారం,జనవరి10: దొంగతుర్తిలో లయన్స్ క్లబ్‌ను లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు శుక్రవారం ప్రారంభించారు. రీజినల్ చైర్మన్ తన్నీరు రాజేందర్ ఆధ్వర్యంలో ఈ క్లబ్‌ను ఏర్పాటు చేశారు. క్లబ్ అధ్యక్షుడిగా దాడి సదయ్య, కార్యదర్శి కాల్వ రమేశ్, కోశాధికారిగా ఆకుల తిరుపతి, వైస్ ప్రెసిడెంట్లుగా దాడి శ్రీనివాస్, ముత్యాల చంద్రశేఖర్, సముద్రాల అశోక్ రావు, కార్యవర్గం సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ డైరెక్టర్ మాట్లాడుతూ ఏటా డిసెంబర్ 13న దొంగతుర్తి లయన్స్ క్లబ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రూ.20వేలు సేవా కార్యక్రమాలకు ఇస్తున్నట్లు ప్రకటించారు. దొంగతుర్తికి జిల్లా గవర్నర్, రీజినల్ చైర్మన్, దాతల సహకారంతో కొత్త బాడీ ఫ్రీజర్ మంజూరు చేశారు. అనంతరం వంద మంది వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. జిల్లా ప్రథమ ఉప గవర్నర్ సింహరాజు కోదండరాములు, గవర్నర్ లయన్ నడిపల్లి వెంకటేశ్వరరావు, పీడీజీ, రీజినల్ అడ్వైజర్ అనంతల శివప్రసాద్, లయన్స్ క్లబ్ బాధ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

డీఈవోకు వినతి

ఓదెల, జనవరి 10: కొలనూర్‌లోని సర్కార్ బడి సమస్యలను పరిష్కరించాలని డీఈవో మాధవికి పాఠశాల పూర్వ విద్యార్థులు, ఎంఈవోలు కలిసి శుక్రవారం వినతిపత్రం అందించారు. డీఈవోను కలిన వారిలో పూర్వ విద్యార్థుల వేదిక తరపున ఎన్‌టీపీసీ రిటైర్డ్ ఉద్యోగి జీగురు అయిలయ్య, ఆర్‌పీఎఫ్ సీఐ కొదురుపాక రాజేంద్రప్రసాద్, ఓదెల, సుల్తానాబాద్ ఎంఈవోలు రమేశ్, రాజయ్య తదితరులు ఉన్నారు

వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలి

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 10 : మహిళా ఉద్యోగులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుని సంస్థ అభివృద్ధికి పాటుపడాలని ఆర్జీ–2 ఏరియా ఎస్‌వో టూ జీఎం రాముడు సూచించారు. ఓసీపీ–3 ప్రాజెక్టు కాన్ఫరెన్స్ హాలులో డివిజన్‌లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులకు 16 డిసిగ్నేషన్‌లలో సర్ఫేస్‌లో పని చేయడానికి అవకాశం కల్పిస్తూ శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇందులో 40 మహిళా ఉద్యోగులు పాల్గొనగా వారికి సీనియార్టీ ప్రతిపాదికన వివిధ విభాగాల్లో విధులు నిర్వహించేందుకు అవకాశం కల్పించారు. వారు ఎంచుకున్న విభాగాలకు అనుగుణంగా శిక్షణ అందించి నియమాక పత్రాలు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐఈడీ మురళీకృష్ణ, డీజీఎం (ప) ఎస్. అనిల్ కుమార్, డాక్టర్ మహిపాల్, సంక్షేమాధికారి రాజు, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో పేరు ప్రతిష్టలు

ఓదెల, జనవరి 10: క్రీడలతో పేరు ప్రతిష్టలు తెచ్చుకోవచ్చని పొత్కపల్లి ఎస్ఐ డీ రమేశ్ పేర్కొన్నారు. కనగర్తి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నెహ్రూ యువ కేంద్రం, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ శుక్రవారం నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి 180మంది క్రీడాకారులు వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్, షటిల్, బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో వాలీబాల్ విజేతగా కొలనూర్ జట్టు, రెండోస్థానంలో కనగర్తి, కబడ్డీలో ప్రథమ స్థానంలో శానగొండ, రెండో స్థానంలో కనగర్తి, షటిల్, బ్యాడ్మింటన్ , రన్నింగ్, షాట్ పుట్ విజేతలకు రూ.4వేల విలువ గల స్పోర్ట్స్ కిట్, మెడల్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముస్త్యాల రవీందర్, ఇన్‌చార్జి హెచ్ఎం రజాక్, పీడీ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

విహార యాత్రలో కొలనూర్ విద్యార్థులు

ఓదెల, జనవరి 10: కొలనూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు విజ్ఞాన, విహార యాత్రకు ప్రత్యేక బస్సులో తరలివెళ్లారు. శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలంలోని శ్రీరాముల వారిని దర్శించుకున్నారు. పాపికొండలు, మల్లూరు శ్రీ లక్ష్మినరసింహ స్వామి, మేడారంలో సమ్మక్క, సారలమ్మ, లక్నవరం, రామప్ప చెరువులు, రామలింగేశ్వర స్వామి ఆలయం, ఇతర ప్రదేశాలను దర్శించామని హెచ్ఎం నిట్టూరి యేసుదాస్ తెలిపారు.

బసంత్‌నగర్‌లో అవగాహన ర్యాలీ

పాలకుర్తి, జనవరి10: బసంత్‌నగర్ పోలీ సులు శుక్రవారం రోడ్డు భద్రతా ర్యాలీ చేపట్టారు. రహదారి భద్రతా నియమాలు పాటించాలని ద్విచక్రవాహనదారులకు సూచించారు. రోడ్డు భద్రతా నియమావళిలో భాగంగా ద్విచక్రవాహనాదులు లైసెన్స్, హెల్మెట్ తప్పకుండా ధరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పెద్దపల్లి సీఐ ప్రవీణ్‌కుమార్, బసంత్‌నగర్ ఎస్.ఐ. స్వామి పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ACB శాఖ-20286, పెద్దపల్లి -505172

స్వాధీనతా ప్రకటన

రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ACB శాఖ-20286, పెద్దపల్లి యొక్క ఆధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 మరియు చట్టంలోని సెక్షన్ 13(2)తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత మరియు హామీదారుకు 04-11-2024 తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం 31-10-2024 నాటికి రూ. 10,54,43,771/- (పది కోట్ల యాభై నాలుగు లక్షల నలభై మూడు వేల ఏడు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే) + వడ్డీ & వ్యయాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుకున్నారు.

రుణగ్రహీత: మెసర్స్ సహారోగ్య హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ కరణం నాగేంద్ర ప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్, 2-2-18/49, ఫ్లాట్ నెం.402, హర్షిక్ ప్లాటిన, డిడి కాలనీ, హైదరాబాద్-500013, మరియు హామీదారులు: 1. శ్రీ కరణం నాగేంద్ర ప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్, 2-2-18/49, ఫ్లాట్ నెం.402, హర్షిక్ ప్లాటిన, డిడి కాలనీ, హైదరాబాద్-500013, 2. శ్రీ జక్కుల అశోక్ కుమార్ తండ్రి జక్కుల తిరుపతి, ఇం.నెం.2-36/12, కాపువాడ, చీకురాయి, పెద్దపల్లి-505172, 3. శ్రీ నారాయణ స్వామి సురేష్ కుమార్ తండ్రి నారాయణ స్వామి, ఇం.నెం.4-3-10, కమాన్ రోడ్, పెద్దపల్లి-505172. 4. శ్రీ కొమిరిశెట్టి కనకయ్య తండ్రి రామనర్సయ్య, ఇం.నెం.4-3-216/8/ఎ, భూమ్ నగర్, పెద్దపల్లి 505172, 5. శ్రీ జక్కుల తిరుపతి తండ్రి జక్కుల వెంకటయ్య, ఇం.నెం.2-36/12, కాపువాడ, చీకురాయి, పెద్దపల్లి-505172, 6. శ్రీమతి జక్కుల అనంత లక్ష్మి భర్త కె.నాగేంద్ర ప్రసాద్, డి.నెం.2-2-18/49, ఫ్లాట్ నెం.402, హర్షిక్ ప్లాటిన, డిడి కాలనీ, హైదరాబాద్-500013, 7. శ్రీ సెట్టిపల్లి సుబ్బరామయ్య తండ్రి ఎస్.నాగభూషణం రావు, చిరునామా: 14-171/1, సాయి నగర్ ఫేజ్-II, స్ట్రీట్ నె.3, బడంగ్‌పేట్ నగర్ పంచాయితీ, హనుమాన్ టెంపుల్ సమీపాన, బడంగ్‌పేట్, హైదరాబాద్-500058, A/c. No. 41039649445 T/L, 42339074895 OD.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని 06-01-2025న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు 06-01-2025 నాటికి రూ. 10,66,51,967/- (పది కోట్ల అరవై ఆరు లక్షల యాభై ఒక్క వేల తొమ్మిది వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే) + వడ్డీ & వ్యయాలను కలిపి ఆతరువాత ఏవేని చెల్లింపులు తగ్గించి సదరు మొత్తం కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ACB శాఖ-20286, పెద్దపల్లి యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లో నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ

ఆస్తి నెం.1: సర్వే నెం.346/ఇ, చీకురాయి, పెద్దపల్లిలో శ్రీ జక్కుల అశోక్ కుమార్‌కు చెందిన NALA కన్వెర్టెడ్ భూమి, విస్తీర్ణం 0.33 గుంటలు, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4330/2018, తేది: 06.06.2018, సరిహద్దులు: తూర్పు: మొండెద్దుల రామయ్య, పడమర: కోల చంద్రయ్య భూమి, ఉత్తరం: జక్కుల కొమురయ్య భూమి, దక్షిణం: కోల చంద్రయ్య భూమి,

ఆస్తి నెం.2: సర్వే నెం.346/బి, చీకురాయి, పెద్దపల్లిలో శ్రీ జక్కుల తిరుపతికి చెందిన NALA కన్వెర్టెడ్ భూమి, విస్తీర్ణం ఎక.1.05 గుంటలు, సరిహద్దులు: ఉత్తరం: కోల చంద్రయ్య భూమి, దక్షిణం: జె.తిరుపతి భూమి మరియు 66'వెడల్పు రోడ్, తూర్పు: జె.తిరుపతి భూమి, పడమర: కోల నర్సయ్య భూమి,

ఆస్తి నెం.3: సర్వే నెం.290, రంగంపల్లి, పెద్దపల్లిలో శ్రీ నారాయణ్ స్వామి సురేష్ కుమార్ మరియు శ్రీ కొమిరిశెట్టి కనకయ్యకు చెందిన ఖాళీ భూమి, విస్తీర్ణం 2420 చ.గజాలు, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3510/2008 మరియు 3511/2008, తేది: 13.08.2008, డాక్యుమెంట్ 3510/2008 ప్రకారం సరిహద్దులు: ఉత్తరం: కొనుగోలుదారుల ఆస్తి, దక్షిణం: మహ్మద్ అసిఫుద్దీన్ ఆస్తి, తూర్పు: 100'-00'' వెడల్పు రాజీవ్ రోడ్, పడమర: కొట్టె రాజయ్య ఖాళీ ప్రదేశం. డాక్యుమెంట్ 3511/2008 ప్రకారం సరిహద్దులు: ఉత్తరం: కొనుగోలుదారుల ఆస్తి, దక్షిణం: కొనుగోలుదారుల ఆస్తి, తూర్పు: 100'-00'' వెడల్పు రాజీవ్ రోడ్, పడమర: కొట్టె రాజయ్య ఖాళీ ప్రదేశం.

ఆస్తి నెం.4: రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4546/2011, తేది: 17.06.2011 ప్రకారం శ్రీ సెట్టిపల్లి సుబ్బరామయ్యకు చెందిన, నాదెర్గుల్ గ్రామం, బాలానగర్ మండలం, రంగారెడ్డి జిల్లా వద్ద గల, సర్వే నెం.762లో 167 చ.గజాలు విస్తీర్ణం, ప్లాట్ నెం.41పై నిర్మించబడిన, జి+1 అంతస్తు గల, నివాస ఇం.నెం.14-171/1 యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.40, దక్షిణం: ప్లాట్ నెం.42, తూర్పు: పొరుగువారి భూమి, పడమర: 25 అ. వెడల్పు రోడ్,

ఆస్తి నెం.5: సర్వే నెం.346/డి, చీకురాయి, పెద్దపల్లిలో శ్రీమతి జక్కుల అనంత లక్ష్మికు చెందిన NALA కన్వెర్టెడ్ భూమి, విస్తీర్ణం ఎక.0.17 గుంటలు, రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం.3244/2015, తేది: 24.06.2015, సరిహద్దులు: ఉత్తరం: ఎమ్.సత్తయ్య వ్యవసాయ భూమి, దక్షిణం: జె.రామచంద్రం మరియు జె.ఆగయ్య వ్యవసాయ భూమి, తూర్పు: జె.వైకుంఠ వ్యవసాయ భూమి, పడమర: జె.అశోక్ కుమార్ వ్యవసాయ భూమి మరియు దాత భూమి,

ఆస్తి నెం.6: సర్వే నెం.346/కె, చీకురాయి, పెద్దపల్లిలో శ్రీ జక్కుల అశోక్ కుమార్‌కు చెందిన NALA కన్వెర్టెడ్ భూమి, విస్తీర్ణం ఎక.1.16 గుంటలు, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1761/2015, తేది: 08.04.2015, సరిహద్దులు: తూర్పు: కోల చంద్రయ్య వ్యవసాయ భూమి, పడమర: దాత దారి వ్యవసాయ భూమి, ఉత్తరం: జె. అనంత లక్ష్మి వ్యవసాయ భూమి, దక్షిణం: జె.అనిల్ కుమార్ వ్యవసాయ భూమి.

ఆస్తి నెం.7: సర్వే నెం.346/ఐ, చీకురాయి, పెద్దపల్లిలో శ్రీ జక్కుల అశోక్ కుమార్‌కు చెందిన NALA కన్వెర్టెడ్ భూమి, విస్తీర్ణం ఎక.1.36 గుంటలు, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3278/2015, తేది: 25.06.2015, సరిహద్దులు: ఉత్తరం: జె.నారాయణ వ్యవసాయ భూమి, దక్షిణం: కోల చంద్రయ్య మరియు విక్రయదారు వ్యవసాయ భూమి, తూర్పు: జె. కొమురయ్య వ్యవసాయ భూమి, పడమర: కె.నర్సయ్య వ్యవసాయ భూమి.

ఆస్తి నెం.8: సర్వే నెం.346/జె/1, చీకురాయి, పెద్దపల్లిలో శ్రీ జక్కుల తిరుపతికు చెందిన భూమి, సరిహద్దులు: ఉత్తరం: కోల చంద్రయ్య వ్యవసాయ భూమి, దక్షిణం: వ్యవసాయ భూమి, ఆర్ అండ్ బి రోడ్, తూర్పు: జె. అనిల్ వ్యవసాయ భూమి, పడమర: జక్కుల అశోక్ కుమార్ వ్యవసాయ భూమి. సర్వే నెం.346/కె/2, చీకురాయి, పెద్దపల్లిలో శ్రీ జక్కుల తిరుపతికు చెందిన భూమి, సరిహద్దులు: ఉత్తరం: కోల చంద్రయ్య వ్యవసాయ భూమి, దక్షిణం: వ్యవసాయ భూమి, ఆర్ అండ్ బి రోడ్, తూర్పు: జె. అశోక్ వ్యవసాయ భూమి, పడమర: కె.నర్సయ్య వ్యవసాయ భూమి.

ప్రదేశం: పెద్దపల్లి
తేది: 06-01-2025

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా